## క్లుప్తంగా

### ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన



ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో మాట్లాడుతున్న కలెక్టర్ హనుమంతరావు

**ఆలేరు రూరల్ :** మండలంలోని తూర్పుగూడెం గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను శుక్రవారం కలెక్టర్ హనుమంతరావ పరిశీలించారు. గ్రామంలో ఎన్ని ఇళ్లు నిర్మాణంలో ఉన్నాయి.. ఏయే దశలో ఉన్నాయనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలోని పల్లె ప్రకృతి వనాన్ని పరిశీలించారు. కొల్లూరు గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రాన్ని తనిఖీ చేసి రిజిస్టర్ను పరిశీలించారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో డెలివరీ చేయించుకున్న జ్యోతి అనే మహిళతో ఫోన్లో మాట్లాడి ఆస్పత్రిలో అందిన వైద్య సేవలపై ఆరాదీశారు. అనంతరం జెడ్పీ పాఠశాలకు వెళ్లి పదో తరగతి విద్యార్థులతో ముచ్చటించి వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. ఎక్కువ మార్కులు వచ్చిన వారికి సైకిళ్లు బహుమతిగా అందజేస్తానని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. కలెక్టర్ వెంట మండల అధికారులు, కార్యదర్శులు ఉన్నారు.

### సీపీఆర్పై అవగాహన



బొమ్మలరామారం : సీపీఆర్పై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ విజయ్

**బొమ్మలరామారం :** సీపీఆర్పై అవగాహన అవసరమని సీపీఆర్ ట్రైనింగ్ డాక్టర్ విజయ్ అన్నారు. శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో పీహెచ్సీ ఆధ్వర్యంలో ఎంపీడీవో సిబ్బంది, అంగన్ వాడీ, ఆశ వర్కర్లు, పంచాయితీ కార్యదర్శులు, సిబ్బందికి సీపీఆర్పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రాజా త్రి విక్రమ్, మండల వైద్యాధికారి సుమలత, సీహెచ్వో మురళిధర్ రెడ్డి, వెటర్నరీ డాక్టర్ సునీత, ఎంపీవో శ్రీ మాళిని, హెల్త్ సూపర్వైజర్ జనార్దన్, అసిస్టెంట్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

**గుండాల :** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రెవెన్యూ, పంచాయతీరాజ్, పోలీస్, విద్యుత్, ఆరోగ్య, అంగన్వాడీ, విద్యాశాఖ సిబ్బందికి సీపీఆర్పై శుక్రవారం అవగాహన కల్పించారు. అదేవిధంగా మండల పరిషత్ కార్యాలయంలో డాక్టర్ ప్రవీణ్కుమార్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీఓ చండీ రాణి, ఎంఈఓ అగ్గిరాములు, సీహెచ్ఓ వెంకటేశం, హెచ్వీ కరుణ, రవి పాల్గొన్నారు.

**తుర్కపల్లి:** మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం డాక్టర్ కె. విజయ్ కుమార్ ఆధ్వర్యంలో సీపీఆర్పై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ రుచిరారెడ్డి, ఎంపిఓ వెంకటేశ్వర్లు, ఎస్ఐ తకియుద్దీన్, డాక్టర్ రాహుల్కుమార్ గౌడ్, రాహుల్, సూర్య ప్రకాష్, నిర్మల, రాజయ్య, బిస్మిల్లాబి, బాబ్యలక్ష్మి, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

### అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం

**రామన్నపేట:** అక్రమ అరెస్టులు అప్రజాస్వామికమని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జెల్లెల పెంటయ్య అన్నారు. బీసీ రిజర్వేషన్ల బిల్లులను ఆమోదించాలనే డిమాండ్తో సీపీఎం తలపెట్టిన రాజ్భవన్ ముట్టడికి వెళ్లకుండా స్థానిక నాయకులను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ శుక్రవారం మండల కేంద్రంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొడ్డుపల్లి వెంకటేశం, బల్గూరి అంజయ్య, బోయిని ఆనంద్, కందుల హన్మంత్, గొరిగె సోములు, నాగటి ఉపేందర్, బావండ్లపల్లి బాలరాజు, గాదె నరేందర్, వేముల సైదులు, మేడి గణేష్, శానగొండ వెంకటేశ్వర్లు, పల్లె సత్యం, మల్లేశం, ఆంజనేయులు, రామచంద్రం, నర్సింహ, సత్తయ్య, శేఖర్ పాల్గొన్నారు.

### మద్దతు ధర పెంచాలి

**ఆలేరు రూరల్ :** పత్తికి కనీస మద్దతు ధర క్వింటాల్కు రూ.10,500, వరికి క్వింటాల్కు రూ.3,000 పెంచాలని అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడాల భిక్షపతి డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆలేరు ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసి తహసీల్దార్ ఆంజనేయులుకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొల్లూరి రాజయ్య, మంగ నర్సింహులు, కల్లెపు అడివయ్య, చెక్క వెంకటేశ్, ఆర్.జనార్దన్, ఇక్కిరి సహదేవ్, మామిడాల సోమయ్య, రాజయ్య, పి.రాఘవరెడ్డి, బాబు, సుదర్శన్ పాల్గొన్నారు.

### ట్రినిటీ పాఠశాలలో దీపావళి వేడుకలు

**చౌటుప్పల్ :** పట్టణ కేంద్రంలోని పలు విద్యాసంస్థల్లో శుక్రవారం దీపావళి పర్వదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. దీపావళి ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ట్రినిటీ స్కూల్లో చిన్నారులతో క్రాకర్స్ కాల్పించారు. చిచ్చుబుడ్లు వెలిగించారు. కార్యక్రమంలో ట్రినిటీ స్కూల్ చైర్మన్ కేవీబీ.కృష్ణారావు, ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జిని మంజుల, ఉపాధ్యాయినీలు లవకుమారి, అనూష, పూజారెడ్డి, సుమలత, స్వరూప, భార్గవి, చందన,జ్యోతి, శిరీష, అనసూయ, హారిక, సింధు, లావణ్య, సంతోష,రాణి, తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

**భువనగిరి :** ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం అమ్ముకుని మద్దతు ధర పొందాలని ఎమ్మెల్యే కుంభం అనిల్కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని నాగిరెడ్డిపల్లి, తుక్కాపురం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే రైతుల ఖాతాలో డబ్బులు జమ అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మహేందర్ నాయక్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



భూదాన్పోచంపల్లి : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అనిల్కుమార్రెడ్డి



రామన్నపేట: ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

**రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట**

**భూదాన్పోచంపల్లి :** రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే కుంభం అనిల్కుమార్రెడ్డి అన్నారు. శుక్రవారం పోచంపల్లి పీఏసీఎస్, రేవనపల్లిలో మెప్మా, గౌస్కొండ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖాబాబురావు, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్రెడ్డి, వైస్చైర్మన్ సామ మోహన్రెడ్డి, కిసాన్సెల్ జిల్లా అధ్యక్షుడు మర్రి నర్సింహారెడ్డి, తడక వెంకటేశ్వర్లు, కాంగ్రెస్పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు పాక మల్లేశ్, లవకుమార్, డీసీసీ ఉపాధ్యక్షుడు కళ్లెం రాఘవరెడ్డి, సామ మధుసూదన్రెడ్డి, కొట్టం కరుణాకర్రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు కె.దానయ్య, అంజిరెడ్డి, సుర్వి వెంకటేశ్, సివిల్సప్లై జిల్లా అధికారిణి రోజారాణి, మేనేజర్ హరికృష్ణ, కోఆపరేటివ్ అధికారి శ్రీధర్, ఏడీఏ వెంకటేశ్వర్రావు, తహసీల్దార్ శ్రీనివాస్రెడ్డి, ఏఓ శైలజ, సివిల్సప్లై డీటీ బాలమణి, ఆర్ఐ వెంకట్రెడ్డి, ఏపీఎం తార్యా నాయక్, పీఏసీఎస్ సీఈఓ బాల్రెడి పాల్గొన్నారు.

**రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం**

**వలిగొండ :** రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్లో వలిగొండ పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం, మండలంలోని మాందాపురం, నాతాళ్లగూడెం, అక్కంపెల్లి, లింగరాజుపెల్లిలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో సివిల్ సప్లయ్ జిల్లా అధికారి రోజా రమణి, డీఆర్డీఏ పీడీ నాగిరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి రమణారెడ్డి, ఎంపీడీఓ జలెందర్ రెడ్డి, ,తహసీల్దార్ దశరథ, అంజనీదేవి, డీటీసీస్ బాలమణి, మార్కెట్ చైర్మన్ భీమానాయక్, వాకిటి అనంతరెడ్డి, పాశం సత్తిరెడ్డి, రమేష్, గుర్రం లక్ష్మా రెడ్డి, సతీష్, సహదేవ్, శ్రీనివాస్, కంకల కిష్టయ్య, మల్లేశం, నీరజ వెంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

**ప్రతి ధాన్యం గింజనూ కొనుగోలు చేస్తాం : ఎమ్మెల్యే వీరేశం**

**రామన్నపేట :** రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజనూ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శుక్రవారం రామన్నపేట వ్యవసాయమార్కెట్, బోగారం, ఇంద్రపాలనగరం గ్రామాల్లో ఐకేపీ, పీఏసీఎస్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ భీమ్లానాయక్, వైస్చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, పీఏసీఎస్చైర్మెన్ నంద్యాల భిక్షంరెడ్డి, తహసీల్దార్ సి.లాల్బహదూర్శాస్త్రి, ఏపీఎం జానీమియా, పీఏసీఎస్ సీఈఓ జంగారెడ్డి, డైరెక్టర్లు పెద్దగోని వెంకటేశం, ఏఓ ఎజాజ్అలీఖాన్, రామచంద్రారెడ్డి, రామచంద్రారెడ్డి, నర్సిరెడ్డి, సత్తయ్య పాల్గొన్నారు.

**కొనుగోలు కేంద్రాలు ప్రారంభం**

**చౌటుప్పల్ :** పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్ వీరాభాయి, ఏఓ ముత్యాల నాగరాజు, మార్కెట్ సెక్రటరీ రవీందర్ రెడ్డి, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య, మార్కెట్ డైరెక్టర్లు చప్పిడి సంజీవరెడ్డి, చిమ్మల వెంకట్రెడ్డి, గౌస్ఖాన్, ఏపీఎం యాదయ్య పాల్గొన్నారు.

**చౌటుప్పల్ రూరల్ :** మండలంలోని పెద్దకొండూర్, చిన్నకొండూర్, గుండ్లబావి, దామెరా గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, తహసీల్దార్ వీరాబాయి, ఏఓ ముత్యాల నాగరాజు, ఏపీఎం యాదయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సప్పిడి సంజీవరెడ్డి,బోయ వెంకటేష్, మాజీ సర్పంచ్ జక్కిడి రాంరెడ్డి, బద్దం పాండు రెడ్డి, కాయితి రమేష్, గుండెబోయిన ఇస్తారి పాల్గొన్నారు.

**గుండాల :** మండల కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మోత్కూరు మార్కెట్ కమిటీ చైర్పర్సన్ నూనెముంతల విమలవెంకటేశ్వర్లు శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సీలిమ, ఏఓ సూరజ్కుమార్, పీఏసీఎస్ చైర్మన్ లింగాల భిక్షంగౌడ్, డైరెక్టర్లు ఎ.కొమురయ్య, సాగర్రెడ్డి, అయిలయ్య, అంజయ్య, బక్కయ్య, శ్రీనివాస్, సీఈఓ నాగయ్య పాల్గొన్నారు.

**ఆత్మకూరు (ఎం):** మండలంలోని రహీంఖాన్పేటలో ఎఫ్ఎస్సీఎస్ మోత్కూరు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు ప్రారంభించారు. డైరెక్టర్ స్వామి, సీఈఓ వరలక్ష్మి, సిబ్బంది నరహరి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జస్టిస్ గవాయ్పై దాడిని ఖండిస్తూ నిరసన

**భూదాన్పోచంపల్లి :** జస్టిస్ గవాయ్పై దాడిని ఖండిస్తూ ఎమ్మార్పీఎస్, బహుజన ప్రజాశక్తి ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బహుజన ప్రజాశక్తి రాష్ట్ర కన్వీనర్ నల్ల లక్ష్మణ్ , మ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పాంకుంట్ల బస్వయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు ఎడ్ల లింగస్వామి, మాజీ కౌన్సిలర్ పెద్దల చక్రపాణి, చెరుకు నర్సింహ, ఐతరాజు భిక్షపతి, కొమ్ము లక్ష్మణ్, దయాకర్, వడ్డేపల్లి యాదగిరి, భిక్షపతి, గంగయ్య, మల్లయ్య, యాదగిరి, సురేందర్ పాల్గొన్నారు.

**యాదగిరిగుట్ట :** సీజేఐపై దాడి చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ యాదగిరిగుట్ట తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్, బీసీ సంఘాల నాయకులు ధర్నా నిర్వహించి, డిప్యూటీ తహసీల్దార్కు వినతిపత్రం అందజేశారు. ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు మంద శంకర్ మాదిగ, నాయకులు జాని, లక్ష్మీనారాయణ, భాను, క్రాంతి, మచ్చి, యాదగిరి పాల్గొన్నారు.

**ఆలేరు రూరల్ :** జస్టిస్ బీఆర్ గవాయ్పై దాడి చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్ఛార్జి బీర్రు మహేందర్, మండల కన్వీనర్ కందుల నర్సింగరావు ఆధ్వర్యంలో తహసీల్దార్ ఆంజనేయులుకు వినతి పత్రం అందజేశారు. ఎమ్మార్పీఎస్ నాయకులు పుల్లూరి రవి, గ్యార ఎల్లయ్య, వీహెచ్పీఎస్ అధ్యక్షుడు జాలపు సిద్దారెడ్డి, గ్యార భిక్షపతి, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

**బొమ్మలరామారం :** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్పై దాడిని ఖండిస్తూ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన తెలిపారు. అనంతరం తహసీల్దార్ శ్రీనివాస్రావుకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మైలారం జంగయ్య, రామస్వామి, బొర్ర నర్సింహ, ఊట్ల స్వామి పాల్గొన్నారు.



బొమ్మలరామారం : తహసీల్దార్కు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

**ఆత్మకూరు(ఎం) :** సీజేఐపై దాడిని ఖండిస్తూ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మార్పీఎస్ నాయకులు నిరసన తెలిపారు. అనంతరం డీటీ ఎండీ.షఫీయోద్దీన్కు వినతి పత్రం ఇచ్చారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు నల్ల చంద్రస్వామి, నాయకులు యాస ఇంద్రారెడ్డి, మందుల లింగస్వామి, ధనుంజయ పాల్గొన్నారు.

**వలిగొండ :** జస్టిస్ గవాయ్పై దాడి చేయడాన్ని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం స్థానిక తహసీల్దార్ దశరథకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సాలిగంజి భిక్షపతి, దుబ్బ దానయ్య, సుధాకర్, పల్లెర్ల రామచందర్ మాదిగ, మోత్కూరు శ్రీరాములు, యాదగిరి పాల్గొన్నారు.

**అడ్డగూడూరు :** జస్టిస్ గవాయ్పై దాడి నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం అంబేద్కర్ చౌరస్తా నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ శేషగిరి రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సూరారం రాజు బాలెంల నరేష్, రాజు, రవి, మహేందర్, అనిల్ , సతీష్, ఐలయ్య ఉన్నారు.



యాదగిరిగుట్ట : డిప్యూటీ తహసీల్దార్కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

## ‘సాక్షి’పై కక్ష సాధింపు చర్యలు ఆపాలి

**ఆలేరు రూరల్ :** సాక్షి దినపత్రికపై ఏపీలోని కూటమి ప్రభుత్వం చేపడుతున్న కక్ష సాధింపు చర్యలను ఆపాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేశ్ అన్నారు. సాక్షి దినపత్రిక ఎడిటర్ ధనంజయరెడ్డి, ఇతర జర్నలిస్టులపై కేసులు పెట్టడాన్ని ఖండిస్తూ సీపీఐ ఆధ్వర్యంలో ఆలేరులోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహసీల్దార్ ఆంజనేయులుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య వ్యవస్థలో పత్రికా స్వేచ్ఛ పట్ల రాజకీయ పార్టీలకు గౌరవం ఉండాలని అన్నారు. సాక్షి పత్రికపై, అందులో పనిచేసే సిబ్బందిపై వేధింపులకు పాల్పడటం సరికాదని, ఏపీ ప్రభుత్వం తీరు పత్రికా స్వేచ్ఛకు, భావప్రకటనకు విఘాతం కలిగించే విధంగా ఉందని మండిపడ్డారు. ఇటువంటి దాడులు మానుకోవాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరసన తెలిపిన వారిలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు చౌడబోయిన కనకయ్య, రైతు సంఘం రాష్ట్ర నాయకుడు కొల్లూరి రాజయ్య, రచ్చ నర్సింహులు, శ్రీనివాస్రాజు, బొడ్డు ఆంజనేయులు, స్వామి, రవి, ఎండీ.జహంగీర్, గిరిబాబు, అంజయ్య, కందుల మధు తదితరులు ఉన్నారు.




ఆలేరురూరల్ : తహసీల్దార్కు వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు

**పత్రికా స్వేచ్ఛపై దాడి**

**బొమ్మలరామారం :** పాత్రికేయులను బెదిరించడం ,అక్రమ కేసులు బనాయించడం పత్రికా స్వేచ్ఛపై దాడి చేయడమేనని, ఈ చర్య అమానుషమని పలు పార్టీల నాయకులు అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాక్షి దినపత్రిక ఎడిటర్ ధనంజయరెడ్డిపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడటాన్ని ఖండించారు. సమావేశంలో వివిధ పార్టీల నాయకులు గూడెబాల్ నర్సింహ, పోలగొని వెంకటేశ్ గౌడ్, కొండోజు ఆంజనేయులు, బోనంకూర మల్లేశ్, మన్నె శ్రీధర్, రాగుల బల్రామ్, అన్నెమైన వెంకటేశ్, ఈగల బాల్రాజ్, కూర వెంకటేశ్, ముదిగొండ శ్రీనివాస్, మైలారం రామకృష్ణ, జూపల్లి బాలకృష్ణ, ర్యాకల శ్రీశైలం, మైలారం జంగయ్య, తిప్పారం భానుప్రకాశ్, మనుక రాజు, జింక నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం

**భువనగిరి :** మండలంలోని తాజ్పూర్ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గంజి శ్రీశైలం, వరిగంటి లక్ష్మీనర్సయ్య, ఎండీ యాకుబ్బీ కుటుంబాలను శుక్రవారం ఆర్ఎస్కే ఫౌండేషన్ చైర్మన్ , బీఆర్ఎస్ జిల్లా నాయకుడు ర్యాకల శ్రీనివాస్ పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబాలకు రూ. 5వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మైనార్టీ నాయకులు, యువకులు ఉన్నారు.



ఆర్థికసాయం అందజేస్తున్న ర్యాకల శ్రీనివాస్

## సంక్షిప్త సమాచారం

**కుర్రారంలో వైద్యశిబిరం**

**రాజాపేట :** మండలంలోని కుర్రారం గ్రామంలో హ్యాండ్ ఆఫ్ హోప్ సహకారంతో పాకాల కిష్టఫర్, బిట్టు డిజిటల్ ఆలేరు వారి ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అనిత, జంగ జరాజు, పాకాల దీక్షిత్, ఎర్రగుంట సునీల్, ప్రభాకర్, బూత్కూరు నర్సిరెడ్డి, అంగన్వాడీ టీచర్ స్వప్న పాల్గొన్నారు.

**పొగాకు రహిత సమాజాన్ని నిర్మిద్దాం**

**రామన్నపేట :** పొగాకు రహిత సమాజాన్ని నిర్మిద్దామని ఆరోగ్య విస్తరణాధికారి గోపాల్, ప్రధానోపాధ్యాయుడు స్వామి అన్నారు. శుక్రవారం స్థానిక ఉన్నత పాఠశాలలో మునిపంపుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో పొగాకు వాడకంతో కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం గౌసియా, స్వరూప పాల్గొన్నారు.

**చేనేత రుణమాఫీ అమలు చేయాలి**

**ఆలేరు రూరల్ :** చేనేత కార్మికులకు రుణమాఫీ అమలు చేయాలని మాజీ జెడ్పీటీసీ, పద్మశాలీ సంఘం జిల్లా నాయకుడు బొట్ల పరమేశ్వర్ విమర్శించారు. మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో నాయకులు మహేందర్, మధుసూదన్, వాసు, గణేశ్, లక్ష్మణ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

**బృందావన్ కాలువ కల్వర్టు ఎత్తు పెంచాలి**

**మోత్కూరు :** మండలంలోని పాటిమట్ల గ్రామంలోని బృందావన్ కాల్వపై నిర్మిస్తున్న కల్వర్టు ఎత్తు పెంచి సైడ్వాల్ నిర్మించాలని ఆ గ్రామస్తులు శుక్రవారం పంచాయతీరాజ్ డిప్యూటీ ఈఈని మంగులాల్ను డిమాండ్ చేశారు. కల్వర్టు నిర్మాణం పనులను పరిశీలినకు వచ్చిన ఆయనను గ్రామస్తులు కలిసి సమస్యను వివరించారు. కల్వర్టు బడ్జెట్ను రూ.9 లక్షల నుంచి రూ.7 లక్షలకు కుదించారని కల్వర్టు ఎత్తు పెంచడానికి నిధులు లేవని తెలపగా గ్రామస్తులు కల్వర్టు ఎత్తు పెంచాల్సిందేనని తెలపడంతో ఎత్తు పెంచేందుకు కృషి చేస్తానని డీఈఈ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కురుమేటి గోవర్ధన్, బాలరాజు, చిరుమర్తి యాదయ్య, గిరగాని శ్రీను, చిరుమర్తి రాజు, బండి రాజు, బూడిద ప్రవీణ్, దొండ సత్యనారాయణ ఉన్నారు.

**బద్దం కృష్ణకు నివాళి**

**చౌటుప్పల్ రూరల్ :** చౌటుప్పల్ మండలం ఆరెగూడెం గ్రామానికి చెందిన బీజేపీ నాయకుడు బద్దం కృష్ణ(49) శుక్రవారం ఉదయం మృతి చెందాడు. ఆయన మృతదేహాన్ని బీజేపీ రాష్ట్ర నాయకుడు జి.మనోహర్రెడ్డి సందర్శించి నివాళులర్పించారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ జాల మల్లేష్యాదవ్, మునుగాల ప్రభాకర్రెడ్డి తదితరులు ఉన్నారు.

**సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం**

**యాదగిరిగుట్ట :** సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని యాదగిరిగుట్ట పట్టణ సీఐ భాస్కర్ సూచించారు. సైబర్ నేరాల నియంత్రణ, సీసీ కెమెరాల ఏర్పాటుపై పాతగుట్టలో శుక్రవారం ప్రజలకు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

**సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ**

**మోటకొండూర్ :** నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడతాయని సీఐ శంకర్ అన్నారు. సీసీ కెమెరాల ఆవశ్యకతపై మండలంలోని ఇక్కుర్తి గ్రామంలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఐ అశోక్, మహ్మద్ జలీల్ పాల్గొన్నారు.

**నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం**

**భువనగిరి:** పట్టణంలో ఎల్టీ లైన్, మెంటెనెన్స్లో పనుల్లో భాగంగా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ పట్టణ ఏఈ సాయికృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఆర్బీనగర్, సంతోష్నగర్, శృతినగర్, అంబేద్కర్నగర్, పెంటాజీనగర్, సంజీవనగర్, పాత బస్టాండ్ నుంచి ఎస్ఎల్ఎన్ఎస్ డిగ్రీ కళాశాల హన్మాన్వాడతో పాటు మెయిన్రోడ్డుకు ఇరు పక్కల విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందన్నారు.

# తెలంగాణ బంద్ను జయప్రదం చేయాలి

**భువనగిరి :** బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం నిర్వహించనున్న తెలంగాణ బంద్ను జయప్రదం చేయాలని జై భీమ్ ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు కొమ్ము జగదీష్ అన్నారు. శుక్రవారం పట్టణంలో ఏర్పాటు చేసిన ఆటో యూనియన్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు సమావేశంలో యూనియన్ గౌరవ అధ్యక్షులు కర్తాల శ్రీనివాస్, పట్టణకమిటీ అధ్యక్షుడు యలమర్తి శ్రీనివాస్, స్వర్ణగిరి యూనిట్ అధ్యక్షుడు ఎస్కే నిజాం తదితరులు పాల్గొన్నారు.



మోత్కూరు : బైక్ ర్యాలీలో పాల్గొన్న నాయకులు



యాదగిరిగుట్ట : ఆర్టీసీ డిపో అధికారులకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

**యాదగిరిగుట్ట :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలనే డిమాండ్తో శనివారం నిర్వహించనున్న బంద్ను విజయవంతం చేయాలని కోరుతూ బీసీ సంఘం రాష్ట్ర నాయకుడు కాధూరి అచ్చయ్య ఆధ్వర్యంలో యాదగిరిగుట్టలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. బంద్కు సహకరించాలని ఆర్టీసీ ఉద్యోగులు, వివిధ రాజకీయ పార్టీ నాయకులకు వినతి పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో కర్రె ప్రవీణ్, ఎరుకల హేమేందర్, బందారపు భిక్షపతి, కాటబత్తిని ఆంజనేయులు, బొజ్జ సాంబేష్, పేరబోయిన మహేందర్, మచ్చ నర్సింహ పాల్గొన్నారు.

**ఆలేరులో బైక్ ర్యాలీ**

**ఆలేరు :** బంద్ను జయప్రదం చేయాలని కోరుతూ ఆలేరులో బీసీ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. నాయకులు పి.రాములు, కె.మహేందర్, ఎం.నర్సింహులు, ఆర్.జనార్దన్, సీహెచ్.వెంకటేశ్, జి.శ్రీనివాస్, పి.మల్లేశ్గౌడ్, పి.నాగయ్య, ఎం.భిక్షపతి పాల్గొన్నారు.

**సీపీఎం ఆధ్వర్యంలో..**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ నేడు నిర్వహించనున్న బంద్ను విజయవంతం చేయాలని కోరుతూ సీపీఎం నాయకులు ఆలేరు పట్టణంలో శుక్రవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్టీసీ బస్టాండ్ వద్ద కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో నాయకులు ఎక్బాల్, వెంకటేశ్, రమేశ్, బాలరాజు, పాలు, సత్యరాజయ్య పాల్గొన్నారు.

**తుర్కపల్లి :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్తో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో తుర్కపల్లిలో రాస్తారోకో నిర్వహించారు. సీపీఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్, లింగయ్య, తలారి మాతయ్య, జి.నరసింహ, తూటి వెంకటేశం, ఎస్.పెంటయ్య, బలరాం, కె.వెంకటేశంతదితరులు పాల్గొన్నారు.

**మోత్కూరులో**

**మోత్కూరు :** బీసీ బంద్ను విజయవంతం చేయాలని కోరుతూ బీసీ జేఏసీ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ సంఘం నాయకులు పోచం సోమయ్య, గుండగోని రామచంద్రు, కలిమెల నర్సయ్య, జంగ శ్రీను, అన్నెపు వెంకన్న, అవిశెట్టి అవిలుమల్లు, గడ్డంనర్సింహ్మ, బుర్ర శ్రీను, కొక్కుల సత్యనారాయణ, బొల్లు యాదగిరి, గజ్జి మల్లేష్, కందుల విక్రాంత్, బయ్యని రాజు, దుర్గయ్య, అంజయ్య పాల్గొన్నారు.

**కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం**

బీసీ రిజర్వేషన్ల బిల్లుపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్ర మంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు బొల్లు యాదగిరి, సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, నాయకులు దడిపల్లి ప్రభాకర్, చింతల కృష్ణారెడ్డి, మెతుకు అంజయ్య, పిట్టల చంద్రయ్య, వెండి యాదగిరి, ఎండీ.వజీర్, లెంకల యాదగిరి, మరాఠి అంజయ్య, దడిపల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

**బీసీ రిజర్వేషన్ల సాధనకు ఐక్యంగా పోరాటం చేయాలి**

**మోటకొండూర్:** బీసీ రిజర్వేషన్ల సాధనకు ఐక్య పోరాటం చేయాలని బీసీ జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో నిర్వహించిన బీసీ సంఘాల నాయకుల సమావేశంలో వారు మాట్లాడారు. నేటి బంద్కు మద్దతు ప్రకటించాలని కోరారు. చేతివృత్తుల పనిదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు బొలగాని జయరాములు, ఎగ్గిడి కృష్ణ, బాల్ద సిద్దులు, భూమండ్ల శ్రీనివాస్, బుగ్గ కొమురయ్య, వడ్డెబోయిన జహంగీర్, నాగచందర్, మల్లేశ్ గౌడ్, గణేశ్, మహేందర్ పాల్గొన్నారు.

**బొమ్మలరామారం :** రాష్ట్ర బంద్కు మద్దతుగా మండల కేంద్రంలోని ముదిరాజ్ భవన్లో బీసీ నాయకులు శుక్రవారం సన్నాహక సమావేశం నిర్వహించారు. నాయకులు గూదేబాల్ నర్సింహ, పోలగొని వెంకటేశ్గౌడ్, కొండోజు ఆంజనేయులు, బోనంకూర మల్లేశ్, మన్నె శ్రీధర్, రాగుల బల్రామ్, రంగారామాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**బీబీనగర్ :** బీసీ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించనున్న బంద్ను విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం మండల కేంద్రంలోని రహదారి బంగ్లాలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు సుర్వి జంగయ్యగౌడ్, కొత్త నర్సింహ స్వామి, వెంకటేష్, పరాంకుశం, ఎర్రబోతు శ్రీనివాస్, సురుష్ గౌడ్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**సంస్థాన్ నారాయణపురం:** బీసీ రిజర్వేషన్ల సాధన కోసం తలపెట్టిన బంద్ను విజయవంతం చేయాలని బీసీ యువజన సంఘం నియోజకవర్గ ఇన్చార్జ్ వీరమళ్ల కార్తీక్ పిలుపు నిచ్చారు. మండల కేంద్రంలో శుక్రవారం బీసీ యువజన సంఘం సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో నాయకులు బోల్లెపల్లి లక్ష్మణ్, బచ్చనగోని గాలయ్య, ఉప్పల లింగస్వామి, నాగరాజు చిలువేరు అంజయ్య, సుర్వి యాదయ్య, బచ్చనగోని దేవందర్, కాటేపల్లి వెంకటేశం, దూసరి వెంకటేష్, తెలంగాణ భిక్షం, బద్దం యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

**బీసీ బంద్కు కళాశాలల సంఘం మద్దతు**

**మోత్కూరు :** బీసీ సంఘాలు తలపెట్టిన రాష్ట్ర బంద్కు మహాత్మాగాంధీ యూనివర్సిటీ పరిధిలోని తెలంగాణ ప్రైవేట్, డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్య సంఘం మద్దతు ఉంటుందని ఆ సంఘం అధ్యక్షుడు తీకుల్ల శ్రీనివాస్రెడ్డి, ప్రధాన కార్యదర్శి సీహెచ్.సత్యంగౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

**భూదాన్పోచంపల్లి :** బీసీలకు 42శాతం బీసీ రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాలు తలపెట్టిన బంద్ను జయప్రదం చేయాలని బీసీ సంఘం జిల్లా నాయకుడు, మాజీ వైస్ఎంపీపీ పాక వెంకటేశ్యాదవ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీసీలకు రాజ్యాధికారమే ధ్యేయంగా, తమ హక్కుల సాధనకు సంఘటితంగా ఉద్యమించాలన్నారు.

**వలిగొండ :** రాష్ట్ర బంద్లో సబ్బండ వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు జింకల కృష్ణ యాదవ్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు.

## డీసీసీ అధ్యక్ష పదవికి అవకాశం కల్పించాలని వినతులు

**రామన్నపేట :** డీసీసీ అధ్యక్ష పదవికి అవకాశం కల్పించాలని రామన్నపేటకు చెందిన పీసీసీ కార్యదర్శి గోదాసు పృథ్వీరాజ్ శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏఐసీసీ పరిశీలకుడు సంజయ్ రౌత్ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఎన్ఎస్యూఐ , యువజన కాంగ్రెస్, కాంగ్రెస్పార్టీలలో వివిధ హోదాలలో పని చేసినట్లు ఆయన తెలిపారు. ఆయనవెంట పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండీ జమీరొద్దిన్, బొడ్డు సురేందర్, సాల్వేరు లింగం పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.



చౌటుప్పల్ : శరత్ రౌత్కు వినతిపత్రం అందజేస్తున్న ముప్పిడి సైదులుగౌడ్

**చౌటుప్పల్ :** డీసీసీ అధ్యక్షుడిగా తనకు అవకాశం ఇవ్వాలని కోరుతూ కాంగ్రెస్ నాయకుడు ముప్పిడి సైదులుగౌడ్ శుక్రవారం ఏఐసీసీ పరిశీలకుడు శరత్ రౌత్కు వినతిపత్రం అందజేశారు.30ఏళ్లుగా ఆయన పార్టీకి చేసిన సేవలను వివరించారు. ఆయన వెంట నాయకులు శామకూర రాజయ్య, ఉండాటి సత్యనారాయణ, డాకోజి లక్ష్మినారాయణ, గవ్వల నర్సింగ్రావు, కొయ్యడ నర్సింహ్మ, బోయ యాదయ్య, తూర్పింటి రవి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఆలేరు : శరత్ రౌత్ను సన్మానిస్తున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పల్లె శ్రీనివాస్గౌడ్

## దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలి

**మోత్కూరు :** దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ అన్నారు. శుక్రవారం మోత్కూరు, బుజిలాపురం, పాలడుగులో జరిగిన ఆ సంఘం సమావేశాల్లో పాల్గొని మాట్లాడారు. హైదరాబాద్లో ఈ నెల 25, 26 తేదీలలో నిర్వహించనున్న వికలాంగుల హక్కుల జాతీయ వేదిక సదస్సు ను జయప్రదం చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగులకు విద్య, వైద్య, ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ ఆసుపత్రులలో దివ్యాంగులకు ఉచితంగా వైద్య సౌకర్యం అందించేలా ప్రభుత్వం చర్య తీసుకోవాలన్నారు. దివ్యాంగుల ప్రభుత్వం అందజేస్తున్న పింఛన్ను రూ.6వేలు పెంచాలన్నారు. ఆ సంఘం డివిజన్ అధ్యక్షుడు గడ్డం యాదగిరి, పట్టణ అధ్యక్షుడు గుండు శ్రీను, నాయకులు వస్తుప్పుల మంజుల, కార్యదర్శి పల్లపు సమ్మయ్య, సహాయ కార్యదర్శి అప్పల యాదగిరి, కోశాధికారి గొలికార్ రాజు, నాయకులు చేతరాశి నరేష్, రాపాల సత్తయ్య, వేముల వెంకన్న, కె.జులేఖ, బండి అండాలు, వెంకటయ్య, కొంపెల్లి జహంగీర్, బొంతల కిష్టయ్య, కొక్కుల లలిత, సీనయ్య శర్మ తదితరులు పాల్గొన్నారు.